రూ. 8వేల కోట్లతో వైద్య కళాశాలల నిర్మాణం

- తొలివిడత విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల
- అందుబాటులోకి రానున్న 750 ఎంబిబిఎస్ సీట్లు
- ఒక్కో కాలేజీ రూ.500 కోట్లతో నిర్మాణం
- వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు
- విజయనగరం వైద్యకళాశాల నిర్మాణ పనులు తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల్లో అన్ని రకాల ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.8వేల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలను దశలవారీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తొలివిడతగా నిర్మిస్తున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా జులై 15 నాటికే ఈ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆగస్టు నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీ ధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులతో కలిసి, విజయనగరం గాజులరేగ వద్ద నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మీడియాతో మాట్లాడుతూ, వైద్యారోగ్య రంగంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీనిలో భాగంగా తొలివిడత ఐదు కళాశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నామని చెప్పారు. వీటిలో నాలుగు కళాశాలలకు ఇప్పటికే అనుమతి లభించిందని, రాజమండ్రి వైద్య కళాశాలకు మాత్రం కొద్ది రోజుల్లో అనుమతులు రానున్నాయని తెలిపారు. పాడేరు, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలు 2024-25 విద్యాసంవత్స రంలో, మరో 9 వైద్య ప్రభుత్వ వైద్య కళాశాలలు 2025-26లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రతీ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వసతులతో పాటుగా, లక్షా, 20వేల చదరపు అడుగుల విస్తీర్ణంగల భవన సముదాయం, 330 పడకలతో నిర్వహణలో ఉన్న ఆసుపత్రి కావాలన్నారు. కొత్తగా ప్రారంభం కానున్న ఐదు వైద్య కళాశాలల వల్ల రాష్ట్రంలో అదనంగా 750 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. సుమారు రూ.500 కోట్లతో నిర్మితమవుతున్న ఒక్కో వైద్య కళాశాలలో మొత్తం 722 మంది ఉద్యోగులను నియమిస్తామని, వీరే కాకుండా మరో 280 అదనపు సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. విజయ నగరం ప్రభుత్వ వైద్య కళాశాల తరగతి గదులు, హాస్టల్ భవనం నిర్మాణ పనులను ఎం.టి.కృష్ణబాబు క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలను ప్రారంభించే నాటికి అన్ని వసతులను పూర్తిగా కల్పించాలని ఆదేశించారు. అందు బాటులో ఉన్న అత్యుత్తమ బోధనా పద్ధతులను ఈ కళాశాలలో ఏర్పాటు చేయాలని, దీనికోసం నిపుణుల బృందం ఇతర వైద్య కళాశా లలను సందర్శించి నివేదిక తయారు చేయాలని సూచించారు. అన్ని సదుపాయాలతో హాస్టల్ భవనాన్ని నిర్మించి, లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఎంఈ వరప్రసాద్, ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఈ అంకమ్మ చౌదరి, ఇఇ బిఎన్ ప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, సూపరింటిండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, డిఎల్ హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇవ్వకుంటే నెలకు రూ.10వేలు నిరుద్యోగ భృతి ఇవ్వండి

అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేనిచో వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వాలకు నిరుద్యోగ యువత తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అఖిలభారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న అన్నారు. శుక్రవారం విలేకరుల తో కోట మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిం దని వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించు కోవాలని ,రైల్వే శాఖలో మూడు లక్షల పైగా ఉద్యోగా లుగా ఖాళీగా ఉన్నాయని వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియమాల కోసం ఆరు సంవత్సరాల నుంచి నోటిఫికేషన్ రాకపోవడం వల్ల నిరుద్యోగులు తీవ్ర నిరాశ గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. గ్రూప్ 1,2, ఉద్యోగాల సంఖ్యను పెంచాలని ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలు 20 వేలకు పైగా, గ్రామ సచివాలయాల్లో 22,500 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వలేని పక్షంలో నిరుద్యోగులకు నెలకు పదివేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి 8వ వార్డులోని శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ వెల్లడించారు. శ్మశాన వాటికలో అంత్య క్రియలకు షెడ్ నిర్మాణం, బోర్ వెల్ ఏర్పాటుకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. త్వరితగతిన ఈ అభివృద్ధి పనులు చేయాలని సచివా లయ సిబ్బందికి చెప్పారు. కార్యక్రమం లో కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, నాయ కులు కారుకొండ హరీష్ పాల్గొన్నారు.

గంట్యాడలో వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ రంది రామునాయుడు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా ఎంపీపీ పీరు బండి హైమావతి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు సకాలంలో రైతు భరోసా కేంద్రాల వద్ద ఉంచి సబ్సిడీపై అందజేయాలన్నారు వరి విత్తనాలను ముందుగానే రైతు భరోసా కేంద్రంలో నిల్వ ఉంచాలని విత్తనం మొలకశాతం రైతు భరోసా కేంద్రాల వద్ద తనిఖీ చేసిన తర్వాత మాత్రమే రైతులకు అందజేయాలన్నారు ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న విత్తనాలను అధికారులు తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలుగా నిర్ధారణ చేసుకొన్నా తర్వాత మాత్రమే రైతులకు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్సీ సెల్అధ్యక్షులు పి.జైహింద్ కుమార్ జడ్పిటిసి వి.నరసింహామూర్తి సలహా మండలి సభ్యులు ఏవో శ్యామ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా నుంచి నలుగురు ఎన్నిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 9వ.తేదీ నుండి 12వ.తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరగనున్న అల్ ఇండియా ట్రైబల్ వాలీబాల్ పోటీలలో పాల్గొనటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు విజయనగరం జిల్లా నుండి 4క్రీడా కారులు ఎంపికయయ్యారు. వీరు కురుపాం మండలం పొడిగూడ గ్రామం, పి. రాజశేఖర్, ఏ. మంగరాజు జి ఎల్ పురం, మండలం మేదరగరడ గ్రామం, ఏ. దిలీప్, పి.మల్లేష్, జి ఎల్ పురం మండలం రుసినికాలనీ గ్రామం 4 క్రీడా కారులు కురుపాం నియోజక వర్గం,ఈ రాష్ట్ర జట్టుకు చీఫ్ కోచ్ గా బి.వైకుంఠం రావు, ఫిజికల్ డైరెక్టర్, గుమ్మలక్ష్మిపురం వారు నియమింపబడ్డారు. జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులకు జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు గవర సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి టీవీ భగవాన్ దాస్, జిల్లా కార్యదర్శి కెవిఎఎన్ రాజు అబినదించారు.

సత్యా కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ 1 నుండి 31 వరకు కరాటే వేసవి శిక్షణ శిబిరం విజయనగరం జిల్లా తరవున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా శిబిరంలో సుమారుగా 40 మంది విద్యా ర్థులు కోచ్ శ్రీ సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణ పూర్తయిన సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ అభినందిస్తూ కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు ఈ సర్టిఫికెట్స్ విద్యార్థులందరకు ఎంతో ఉపయోగకరమని మరియు ఈ శిక్షణ ఇంతటితో వదిలేయకుండా దీనిని కొనసాగిస్తూ అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి కోచ్ సంతోష్ పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో పుస్తక పఠనం, భక్తి గీతాలు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం అతిథి గా వచ్చిన అర్.శేకర్ నిరుద్యోగి ఆధ్వర్యంలో పుస్తక పఠనం నిర్వహించడం అయింది.ఈ పుస్తక పఠనం వలన విజ్ఞానం తో పాటు మంచి నడవడిక, మనో వికాసం, మానసిక ప్రశాంతత పెంపొందించుకోవచ్చు అని, ఓ చక్కని పుస్తకం వంద మంది మిత్రులతో సమానం అని బాటలో ప్రతి విద్యార్థిని విద్యార్థులను విభిన్న రకమైన పుస్తకాలను చదివించడం జరిగింది.మరియు శిభిరం లో భాగంగా రివ్వు రివ్వు న సాగిపో రంగు రంగుల జెండా మూడు రంగుల జెండా అనే భక్తి గీతాలు పాడించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 15 మంది పిల్లలు హాజరు అయ్యారు అని స్థానిక గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

తాటిపూడి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తాటిపూడి వద్ద గల ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు)లో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతులతో పాటూ జూనియర్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఏపీఆర్ఎస్ సీఏటి 2023, ఏపీ ఆర్జేసీ సీఈటీ-2023కు సంబంధించిన ప్రవేశాలకు గాను గత నెల 20న నిర్వహించిన ప్రవేశ పరీక్షల ఫలితాలు ప్రభుత్వం విడుదల చేసిందని తాటిపూడి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శారదా బాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలకు సంభందించి అభ్యర్థులు https://aprs.apcfss.in వెబ్సైట్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆమె తెలిపారు. సందేహాలు ఏమైనా ఉంటే 9866559729 నంబరుని సంప్రదించాలన్నారు.

చేపల కంచేరు లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-భోగాపురం: జగనన్న పాలనలో అందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డు కొండ అప్పలనాయుడు అన్నారు. మండలం లో చేపల కంచేరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ, వైసిపి కార్యకర్తలుతో కలసి ఎమ్మెల్యే అప్పలనాయుడు నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్య లను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అలజర్ల నర్సింగ రావు, పడాల భాను, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బైరెడ్డి ఎర్ర అప్పలనారాయణ,కొల్లి రామ్మూర్తి, సుందర హరీష్,దల్లి శ్రీను, మైలపల్లి ఎల్లారావు,రాము,దేముడు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 2వేల మందికిపైగా ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : శుక్రవారం ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యులు బొత్స సత్యనారాయణ ఆదేశాలమేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం దొరుకుటకు చీపురుపల్లి పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (బాయ్స్), బాయ్స్ హైస్కూల్ లో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ & ట్రైనింగ్ వారిచే మెగా జాబ్‌మేళా నిర్వహించారు చీపురుపల్లి నియోజకవర్గం నలు మూలల నుండి చదువుకొన్న నిరుద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం లో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) జాబ్‌మేళా ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిలో జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగ యువతకు ఆయా ప్రాంతాల్లో వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్నారని ప్రస్తావించారు. చీపురుపల్లి నియోజకవర్గ స్థాయి మెగా జాబ్ మేళాలో సుమారు 20కు పైగా ప్రైవేట్ సంస్థల్లో 2000 పైగా ఉద్యోగ అవకాశాలను ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు అందిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పి.డి. కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర బాలబాలికల సంరక్షణ చైర్మన్ కేసలి అప్పారావు, పలాస నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కే.వి.సూర్యనారాయణ రాజు(పులి రాజు), ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధన్, మాజీ ఏఎంసీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మంగగిరి సుధారాణి శ్రీనివాసరావు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణపనుల నిలిపివేత

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని డెంకాడ చిన్నతాడు గ్రామాల మధ్యలో ఏకార్యచెరువు, నేదురా చెరువు మధ్యలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్న అషూర్ డెవలప్మెంట్ శుక్రవారం పనులను నిలిపివేశారు. పిఎసిఎస్ అధ్యక్షుడు రొంగలి కనక సింహాచలం రైతులు కలిసి మూడు రోజుల క్రితం అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన ఈ విషయం కనక సింహాచలం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను దృష్టికి తీసుకువెళ్లి దానివల్ల రైతులు జరిగే నష్టాన్ని వివరించారు వెంటనే స్పందించిన చిన్న శ్రీను అషూర్ డెవలప్మెంట్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు ఈ విషయంపై జిల్లా పరిషత్ చైర్మన్ కి రొంగలి కనక సింహాచలం గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు రెండు గ్రామాల రైతుల తరుపున నిలబడినందుకుగాను కనక సింహాచలం అభినందించారు.

చిల్లంగి పేరుతో ఎవరినైనా హింసిస్తే చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర-రామభద్రపురం: మూఢ నమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దు అని స్థానిక ఎస్సై సురేందర్ నాయుడు అన్నారు. శుక్రవారం నాయుడు వలస గ్రామంలో హరిజన వీధిలో మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో చిల్లంగి పేరుతో ఎవరినైనా హింసిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసు కుంటామని అన్నారు. చిల్లంగి అనేది ఒక బూటకమని దానిని విడనాడాలని అన్నారు. ఇటీవల సైబర్ మోసాలకు ప్రజలు గురవుతున్నారని వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు వలస గ్రామస్తులు పాల్గొన్నారు.

అమృత సరోవర్ కొనేరులను పరిశీలన చేసిన స్పెషల్ టీమ్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అప్పయ్యపేట, కోటసీతారాంపురం, జానుమల్లువలస గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం నిధులతో అభివృద్ధి పనులను చేపట్టి సుందరంగా తీర్చిదిద్దిన అమృత సరోవర్ కొనేరులని శుక్రవారం అమృత సరోవర్ స్పెషల్ ఆఫీసర్ డి.మల్లిఖార్జునరావు, మన్యం జిల్లా డ్వామా పిడి రామ చంద్రరావులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వారికి ఆయా గ్రామాలకు చెందిన వేతనదారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.గ్రామాల్లోని కోనేరులని సుందరీకరణ చేసిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు.స్తానిక ప్రజా ప్రతినిధులు, వేతనదారులు కూడా కొనేరులన అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సుందరీకరణ చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఉపాధి హామీ ఏపిఓ భాను, జేఈ కృష్ణారావు,సర్పంచులు జొన్నాడ తేరేజమ్మ గరికయ్య, ఉడమల కృష్ణమూర్తి, యాళ్ల వెంకటనాయుడు, ఎంపిటిసి బురిడి కుసుమ కుమారి సూర్యనారాయణ, సెక్రెటరీలు వెంకటరావు, కామేశ్వర రావు, శంకరరావు, టీఏలు జానకి, లక్ష్మణలతో పాటు ఆయా సచివాలయంల సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు

- బత్తిలి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్చరిక

విశాలాంధ్ర-పార్వతీపురం: విధుల్లో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని పాలకొండ రెవెన్యూ డివిజన్ లోని భామిని మండలం బత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులలో స్వల్ప తేడాలు గమనించిన కలెక్టర్ ఇకపై రికార్డుల నమోదు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఇకమీదట ఇలా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది హాజరులో భాగంగా జూనియర్ అసిస్టెంట్ శశికాంత్ బహదూర్ ను గూర్చి వాకబుచేయగా ట్రెజరరీ ఆఫీసుకు వెళ్లారని తెలియజేయగా, ట్రెజరరీ ఆఫీసుకు ఫోన్ లో వివరాలు అడిగారు. హాస్పటల్ సిబ్బంది ఎవరూ ట్రెజరీకి రాలేదని నిర్ధారించడంతో జీతంనిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశించారు. నైట్ వాచ్ మెన్ వెంకటరావు గత ఎనిమిది మాసాల నుండి విధులకు రాకపోవడం గమనించిన కలెక్టర్ తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గత అరు నెలలుగా 15 మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ జరగడానికి గల కారణాలను ప్రశ్నించారు. శానిటేషన్, ఆపరేషన్ గది, ఓపి కార్డ్స్ క్షున్నంగా పరిశీలించారు. ప్రతీశుక్రవారం ప్రభుత్వం నిర్దేశించిన గ్రామాలకు శానిటేషన్ చేయవలసి వుండగా ఇంతవరకు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా ఒక్క ప్రసవం కూడా జరగక పోవడంపై ఆరా తీయగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకమీదట ఇలా జరగకుండా చూసుకోవాలని డాక్టరు రవీంద్రను హెచ్చరించారు. ఆసుపత్రి ప్రసవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి ప్రసవ తేదీలను తెలియజేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రక్త హీనత కలిగినవారిపై పౌష్టికాహారం గూర్చి తెలియజేయాలని ఆయన సూచించారు. ఫ్యామిలీ డాక్టరు వైద్య ఆరోగ్య సేవలు పక్కాగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అంటు వ్యాధులు, అంటువ్యాధులు కాని బిపి, మధుమేహం వంటి వాటిపై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. రానున్న వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ప్రభల కుండా స్ప్రేయింగ్ పక్కాగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది మంచి వైద్యం అందించాలని సూచించారు. దూర ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని వారికి వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు.

పాఠశాల పనులు వేగవంతం చేయాలి

నాడు నేడు పనులు జరుగుతున్న పాఠశాల భవనాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు



విశాలాంధ్ర-సాలూరు టౌన్: ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు ప్రభుత్వం రెగ్యులరేషన్ చేస్తున్నట్టుగా ప్రకటించడంతో ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న దొరకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.శుక్రవారం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ ఉపాధ్యాయులుగా చేయుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కాబినెట్ ఆమోదం తెలియజేసినందుకు ఉపముఖ్య మంత్రి నివాసం వద్ద ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఫొటోకు పాలభిషేకం చేశారు. ఉప ముఖ్యమంత్రి, గిరి జన సంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొర ఈ విషయంపై మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదలకు, కాంట్రాక్ట్ ఉద్యోగు లకు, మహిళలకు, బడుగు, బలహీన వర్గాలకు, ఎప్పుడు వారి పక్షాన నిలబడుతూ వారి కొరకే పోరాడుతున్నా జగన్ ప్రభుత్వాన్ని అని తెలియజేశారు. కావున మీరు ముఖ్యమంత్రి కి రుణపడి ఉండాలని కృతజ్ఞతలు వారికి తెలియజేయాలని అన్నారు.ఆయన నివాసనికి వచ్చి కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ప్రభుత్వనికి, ముఖ్యమంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసారు.

సిఆర్టిలను రెన్యువల్ చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్స్ టీచర్స్ రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేస్తూ జీవో ఆర్టీ నెంబర్: 195 తే:09/06/2023దిన ఉత్తర్వులు విడుదల చేశారు. 2023-24కు గాను సీతంపేట ఐటిడిఏ పీఓ కల్పనా కుమారి కి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ చే త్వరగా ఉత్తర్వులు విడుదల చేసి వీరికి రెన్యువల్ చేయాలని యుటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కర్ రావు, జిల్లా కార్యదర్శి కుండంగి కృష్ణారావు డిమాండ్ చేశారు.

పులి దాడిలో ఆవు మృతి



విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గుమడాం గ్రామ సమీపంలోని పామాయిల్ తోటలో పులి దాడిలో ఆవు మృతిచెందింది. శుక్రవారం ఉదయం రాంప్రసాద్ అను రైతు పామాయిల్ తోటలో ఆవు మృతిచెందింది.గాయాలను బట్టి పులి దాడిచేసి ఉండొచ్చన్న అనుమానంతో రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.సాలూరు రేంజ్ అటవీ అధికారి కారు రామారావు తమ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానకి చేరుకున్నారు. మృతిచెందిన ఆవును పరిశీలించారు. సమీపంలో పులి పాదముద్రలను గుర్తించారు. ఆవును చంపింది పులి అని నిర్ధారించారు. గతేడాది సెప్టెంబరు 17న నార్లవలస పంచాయతీ మారయ్యపాడులో రెండు లేగదూడలను చంపిన సంఘటన చోటుచేసుకున్న తరువాత మరల ఇప్పుడు మండలంలో పులి అలజడి నెలకొనడంతో సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

నిధులను విడుదల చేయండి

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ను కోరిన జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్వతీపురం నియోజక వర్గం పరిధిలో పలు మండలాలు, గ్రామాలలో వేసినటువంటు అనుసంధాన రోడ్లకు సంబంధించిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఎం సూర్య కుమారిని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ కోరారు.శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు అంశాలపై చర్చించారు.బిల్లులను ఆర్థిక ఆమోదం కొరకు ప్రభుత్వము వారికి పంపడం జరిగిందని వాటిని వీలైనంత త్వరగా పరిశీలించి సదరు బిల్లులకు ఆర్థిక ఆమోదం తెలిపి సంభందిత కాంట్రాక్టింగ్ పనులు చేసే వారికి అందే విధముగా సహకరించి గ్రామాల అభివృద్ధికి సహకరించమని వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై కమిషనర్ స్పందిస్తూ ప్రస్తుతము ఆర్థిక చెల్లింపులు జరగక పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు అన్నింటినీ తక్షణమే మంజూరు అయ్యేవిధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

జంఝావతి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి సాగునీరందించండి

విశాలాంధ్ర-సీతానగరం: ఐదు దశాబ్దాల క్రితం కొమరాడ మండలంలోని జంఝావతి వద్ద ఏర్పాటుచేసిన జంఝావతి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి దీని పరిదిలోగల గ్రామాలకు సాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని మన్యం జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోరుతూ ముందుగా ప్రోజెక్టు పరిదిలోగల అన్ని సచివాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి దీన్ని ప్రారంభం చేయగా, ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఒడిశా రాష్ట్రంతో సంప్రదించి దీనిపై ఉండే ఇరు రాష్ట్రాల వివాదాలు తొలగించి ప్రోజెక్టు ద్వారా సాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్త చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం జోగమ్మపేట సచివాలయంలో ఇప్పలవలస, పాపమ్మ వలస గ్రామాలకు చెందిన రైతులు వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. జంఝావతి ప్రాజెక్టు సమస్య పరిష్కారం చేసి సాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఇప్పలవలస సర్పంచ్ చింతల లక్ష్మణరావు, గుల్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలి : డిఐఒ జగన్మోహనరావు

విశాలాంధ్ర-కొమరాడ: గర్భిణీల ఎప్పుడు అప్పుడు వైద్య పరీక్షలు చేసుకో వాలని శుక్రవారం ఆర్.బి పురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్(పిఎంఎస్ఎంఎ) కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. గర్భిణీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు నిశితంగా పరిశీలించారు. ఈ మేరకు గిరి శిఖర గ్రామాల నుండి వైద్య సిబ్బంది తీసుకు వచ్చిన గర్భిణీలతో డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడి ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిశీలనచేసి వీరిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య తనిఖీల వివరాలు మాతా శిశు సంరక్షణ కార్డులో విధిగా నమోదు చేయాలన్నారు. ల్యాబ్ సిబ్బంది గర్భిణీలకు నిర్వహించే హీమోగ్లోబిన్ పరీక్షలు, షుగరు పరీక్షలు దగ్గరుండి పరిశీలించారు. నివేదికలు గర్భిణీలు ఆరోగ్య స్థితికి సరిపడి ఉన్నాయా పరిశీలించారు. పిఎమ్ఎస్ఎమ్ఎ రికార్డులు పరిశీలించి హైరిస్క్ గర్భిణీ గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. సాధారణ ప్రసవాలు, ఆసుపత్రి ప్రసవాలు ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. కాన్పులు వారీగా నివేదికలను వేసుకుంటే మరింత నిశితంగా గర్భిణీల పర్యవేక్షణ వీలవుతుందన్నారు. ఐరన్ మాత్రలు,పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటున్నది ,లేనిదీ వైద్య సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ప్రతీ గర్భిణీ పట్ల సేవా భావంతో పనిచేసి,వారి ఆరోగ్య శ్రేయస్సు కై వైద్య సిబ్బంది కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బి.శామ్యూల్ జాన్, డాక్టర్ సిహెచ్.అరుణ్ కుమార్ నాయుడు,సిహెచ్.ఒ బంగారుబాబు, సూపర్ వైజర్స్ విజయ కుమారి,సాయమ్మ, కృష్ణ శారద, జయగౌడ్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ని కలిసిన టిడ్కో చైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర-బెలగాం: ఎపి టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా విజయవాడలో పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ ఎం. సూర్య కుమారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో ఒక యజ్ఞం మాదిరిగా కొనసాగించి పేదలకు ఇళ్ళు అందించడంలో శ్రామికునిగా కృషి చేస్తున్నందుకు ఛైర్మన్ ప్రసన్న కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో పలు మండలాలు, గ్రామాలలో వేసినటువంటు అనుసంధాన రోడ్లకు సంబందించిన బిల్లులను ఆర్థిక ఆమోదం కొరకు ప్రభుత్వం వారికి పంపడం జరిగిందని వాటిని వీలైనంత త్వరగా పరిశీలించి సదరు బిల్లులకు ఆర్థిక ఆమోదం తెలిపి సంబంధిత కాంట్రాక్టింగ్ పనులు చేసే వారికి అందే విదంగా సహకరించి గ్రామాల అభివృద్ధికి సహకరించమని వినతిపత్రాన్ని అందచేశారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ వెనువెంటనే ప్రస్తుతం ఆర్థిక చెల్లింపులు జరగక పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులన్నింటినీ తక్షణమే మంజూరయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రయారిటీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తికావాలి

- నెల రోజుల్లో నిర్మాణ దశ మారకుంటే చర్యలు
- వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్స్ కు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి
- ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్లను పూర్తి చేసి వర్మి కంపోస్ట్ చేయాలి - కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ప్రభుత్వ ప్రయారిటీ భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కే లు, హెల్త్ క్లినిక్స్ ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్న భవనాలను 15 రోజులలో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయాలనీ సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో శుక్రవారం ప్రయారిటీ భవనాల పురోగతి పై ఎం.పి.డి.ఓ లు ఇంజనీరింగ్ అధికారులతో మండల వారీగా పథకం వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఆన్లైన్ లో పూర్తైనట్లు చూపించారంటే వినియోగానికి సిద్ధంగా ఉన్నట్లు భావించాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేవని అర్ధం చేసుకోవాలని స్పష్టం చేసారు. పూర్తి కాకుండా పూర్తి చేసినట్లు అప్లోడ్ చేయవద్దని అన్నారు. వచ్చే 15 రోజుల్లో ప్రతి పని స్టేజి మారాలని వర్క్ వారీగా భవనం వారీగా అడుగుతానని, స్టేజి మారక పోతే చర్యలు తప్పవని అన్నారు. మండల ప్రత్యేకాదికారులతో ప్రజా ప్రతినిధులతో మాట్లాడుకొని పూర్తైన వాటిని ప్రారంభోత్సవాలకు సిద్ధం కావాలన్నారు. ఈ ఏడాది విత్తనాలు, ఎరువులు 50 శాతం వరకు ఆర్.బి.కే ల ద్వారానే సరఫరా జరుగుతాయని, దీనిని దృష్టి లో పెట్టుకొని ఆర్.బి.కే భవనాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. అదేవిధంగా ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం అందుబాటు లోకి వచ్చినందున హెల్త్ క్లినిక్స్ భవనాలను కూడా త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 45 హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి అనుమతి వచ్చినందున జనాభాను బట్టి ఎక్కడ అత్యంత అవసరం ఉందొ గుర్తించి సోమవారం లోగా ఎం.పి.డి.ఓ లు, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా రిపోర్ట్ అందించాలని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ నిధుల తో చేపడుతున్నందున ఈ భవనాలకు నిధుల సమస్య ఉండదని అన్నారు. అదే విధంగా ఈ నిధులను హెల్త్ క్లినిక్ నిర్మాణాలకు తప్ప వేరే పనులకు ఖర్చు చేయకూడదని స్పష్టం చేసారు. కొత్త ఏజెన్సీ లు నిర్మాణాలకు ముందుకు రాక పోతే ఇప్పటికే బిల్లులు చెల్లించిన ఏజెన్సీల తో మాట్లాడి పనులు చేయించాలన్నారు. బిల్లుల అప్లోడ్ వెంటనే చేయాలనీ, చెల్లింపులకు కూడా ప్రణాళిక ఉండాలని, అందరికీ సమానంగా చెల్లింపులు చేయాలనీ అన్నారు. ఏజెన్సీ ను, లేబర్ ను మొబిలైజ్ చేసుకొని వచ్చే 15 రోజుల్లో పనులు పురోగతి కనపడాలని అన్నారు. వచ్చే 15 రోజుల్లో ఏ ఏ పనులు చేస్తారో చెప్పాలని, నోట్ చేసుకొని మీరు చెప్పిన విధంగానే 15 రోజుల తర్వాత సమీక్షిస్తానని, అప్పటికీ చెప్పినవన్నీ పూర్తి చేయాలనీ న్నారు. పనుల్లో నాణ్యత లోపించాకూడదని, ఈ పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప్ లో భాగంగా ఘన వ్యర్ధ నిర్వహణా షెడ్లను పూర్తి చేసి వర్మి కంపోస్ట్ లను చేయాలనీ అన్నారు. ఇంతవరకు 570 ఎస్.డబ్ల్యు.పి.సి యూనిట్లు పూర్తి అయ్యాయని, వీటిని ఆయా పంచాయతి లకు మాపింగ్ చేయాలనీ, మిగిలిన వాటిని పంచాయతి తీర్మానం చేసి పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇన్స్టిట్యూషనల్ టాయిలెట్స్ పూర్తి చేయాలనీ అన్నారు. ఈ సమావేశం లో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, డుమా పి.డి ఉమా పరమేశ్వరి, ఆర్.డబ్ల్యు.ఎస్., పంచాయతి రాజ్ ఎస్ ఈ లు ఉమా శంకర్, గుప్తా, డి.పి.ఓ శ్రీధర్ రాజా పాల్గొన్నారు.

రైతు అనుమతి లేకుండా దౌర్జన్యంగా కాలువ నిర్మాణం దుర్మార్గం

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో తూరు మామిడి పంచాయతీలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ మురుగు నీరు పోవడానికి త్రోవలేదు. గ్రామానికి చెందిన మచ్చ తిరుపతి రావు స్థలంలోకి ఆయన అనుమతి లేకుండా జగనన్న కాలనీ మురుగు పోవడానికి గృహనిర్మాణ శాఖ అధికారులు 6 అడుగుల వెడల్పుతో కాలువ తవ్వారు. ఆ కాలువ తన అనుమతి లేకుండా తన జిరాయితీ పొలంమీదుగా ఇవ్వడంవల్ల తనకి పూర్తిగా నష్టం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడుతో కలసి మక్కువ మండల తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణకి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ తూరుమామిడి గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్మిస్తున్నారన్నారు. మురుగునీరు పోవడానికి ఏర్పాట్లు లేకుండా మచ్చ తిరుపతి రావు జిరాయితీ భూమిమీదుగా కాలువ తవ్వారని రైతు అనుమతి లేకుండా సర్పంచ్ దౌర్జన్యంగా కాలువ నిర్మాణం చేయ దానికి ప్రయత్నం చేస్తున్నారని ఇది దుర్మార్గమని అన్నారు. ఒక ప్రవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి లే అవుట్ వేస్తే మురుగునీరు ఎలా వెళుతుంది, వరద నీరు ఎలా వెళుతుంది, రోడ్ ఎలా వేశారు, అనేవి చూడకుండా రెవిన్యూ అధికారులు అనుమతులు ఇవ్వరని అలాంటి ది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీ నిర్మాణం లో తూరుమామి డి కాలనీ నిర్మాణంలో అన్నీ తప్పులు తడకలు అని రెండు సంవత్సరాల క్రితం వచ్చిన టిట్లీ తుఫాన్ కు 10 అడుగుల మేర సువర్ణ ముఖీ నది నీరు సుమారు 10 అడుగుల మేర నీరు చేరిందని, చౌడు భూమి అని అటువంటి భూమి లో అధికారులు లక్షల రూపాయలు పోసి జగనన్న కాలనీ నిర్మిస్తున్నారని ఈ భూమి అమ్మకాల్లో సర్పంచ్ అవినీతి కి పాల్పడ్డాడని సాక్షాత్తు సిఎం జగన్ మోహన్ రెడ్డి కి ఫిర్యాదు చేసినా కనీసం రెవిన్యూ అధికారులు విచారణ చేయలేదని అన్నారు తూరు మామిడి జగనన్న కాలనీ నిర్మాణాన్ని సమగ్ర పరిశీలన చేసి మచ్చ తిరుపతి రావు స్థలం మీదుగా వేయదానికి ప్రయత్నం చేస్తున్న కాలువ పనులు ఆపాలని, తూ రు మామిడి జగనన్న కాలనీ అవినీతి పై సమగ్ర విచారణ చేసి అవినీతికి పాల్పడ్డ సర్పంచ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కాలనీకి తీసుకున్న నష్ట పరిహారం డబ్బు తిరిగి కట్టించాలని డిమాండ్ చేశారు.

మున్సిపాలిటీ లో ముగిసిన గడప గడప...

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ముగిసింది.ఎమ్మెల్యే అలజంగి.జోగారావు పాలక సంఘం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వార్డు వీధులలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్ల పరిపాలనా కాలంలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని వారికి అర్హత కలిగి ఇంకా ఏమైనా పథకాలు అందకుంటే వాటిని సైతం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి వారి ముంగటనే అధికారులతో మాట్లాడి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిని, యిందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎక్స్ వైస్ చైర్మన్ బెలగాం జయబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ వానపల్లి. శంకర్రావు, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, ఆర్ ఐ నారాయణరావు శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, అసిస్టెంట్ ఇంజనీర్ సన్యాసిరావు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్, ఎల్ల త్రినాథ, అర్ చిన్నం నాయుడు, అర్ బంగారు నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, పి జయంతి, ఎస్ లావణ్య, తాడ్డి శంకర్రావు, జేసిఎస్ కన్వీనర్ జీ మాధవరావు, స్టేట్ డైరెక్టర్లు చెవిటి వెంకటరమణ, వైసీపీ సీనియర్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు మేరువ వెంకట్రావు, గుంట క్రాంతి, సచివాలయం కన్వీనర్లు బోను ఆదినారాయణ, రెడ్డి రవి కుమార్, అర్వీఎన్ కుమార్, ఏం తవిటి నాయుడు, గండి భాగ్యవతి, ఆళ్తి విజయ, సామల లలిత, బొంగు సురేష్, బి నగేష్, కే చిట్టి, ఎస్ చంద్రరావు, భాస్కరరావు, పి శ్రీనివాసరావు, రాంబాబు, కార్యకర్తలు, గృహ సారథులు, మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు వర్తింపు

గడప గడప ...కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాజకీయాలను ట్రెడిషనల్ రూట్ నుంచి మార్చే కొత్త దారుల్లోకి తెచ్చిన ఘనత వైసీపీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు చీపురుపల్లి సచివాలయం -2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అధినేత అందరూ నడిచే బాటలో కాకుండా..అభివృద్ధి అనే దిక్సూచి బాటలోనే అడుగులు వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. పథకాలు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేవా? అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పథకాలు అందకపోతే సాంకేతిక కారణాలను అన్వేషించి, అర్హులైన వారికి పథకాలు వర్తింపునకు చర్యలు తీసుకోవాలని వీరు పలు శాఖల అధికారులకు సూచించారు. గ్రామాల్లో రైతాంగానికి మేలు చేకూరేలా రైతు భరోసా కేంద్రాలు కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో ప్రతి గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా త్రాగు నీటి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు..మండల పరిధిలో ప్రతి గ్రామానికి ఈ పథకం ద్వారా త్రాగునీరు అందించేలా కృషి చేసినట్లు వీరు పేర్కొన్నారు....రానున్న ఎన్నికల్లో వైసీపీకి పట్టం కడితే ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. సచివాలయ -2 పరిధిలో తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గం ఇంచార్జ్ కె. వి సూర్యనారాయణ రాజు(పులిరాజు), ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వైస్ఎంపీపీ పతివాడ లక్ష్మి, పతివాడ రాజారావు, గ్రామ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాసరావు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీడీఓ కె. రామకృష్ణంరాజు, రాష్ట్ర తూర్పుకాపు డైరక్టర్ బెవర ఉమా, ఎంపీటీసీ కోరుకొండ భారతి, దాలయ్య గెరడి రామదాసు, వార్డుమెంబెర్స్ ఇప్పిలి కిష్ట, మజ్జి శంకర్, మహంతి లక్ష్మి, యాగటి పద్మ, చీపురుపల్లి వైస్సార్సీపీ పట్టణ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వైస్సార్ క్రాంతి పథం సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్, వ్యవసాయ సిబ్బంది, రోడ్లు బిల్డింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు మండలంలో అన్ని ప్రభుత్వ శాఖాలు పాల్గొన్నాయి.

పేదలకు అండగా వైసిపి ప్రభుత్వం : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: సంక్షేమం,అభివృద్ధి ప్రజలకు అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దబ్బిరాజుపేట సచివాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 205వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ఆనాడు ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన మూడేళ్ల కాలంలో కరోనా వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటూ సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన రాము నాయుడు,ఏ.ఎం.సి చైర్మన్ మూకల కస్తూరి, జెడ్పీటిసి సేనాపతి అప్పారావు,వేపాడ మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం,జేసిఎస్ మండల ఇంచార్జ్ బోజంకి శ్రీను,మండల యువజన విభాగ అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను,స్థానిక సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ,దండుపాటి సత్తి బాబు,ఎంపీటీసీ చామంతుల లక్ష్మి, చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్,సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు,బాలబాబు, మండలం వ్యవసాయ కమిటీ సలహాదారుడు ఈర్లే సన్యాసి నాయుడు,బీల సతీష్,కేదారి బంగారయ్య, ఎక్స్ కోపరేటివ్ ప్రెసిడెంట్ శ్రీరామమూర్తి, నిరుజోగి శ్రీను, పాటూరు గంగనాయుడు, నీలకంఠ రాజ పురం సర్పంచ్ గొటిటివాడ దేవి, సత్యం నాయుడు, అప్పలనాయుడు, అరిగి పాలెం ఎంపీటీసీ టీ.వీ రమణ, ఓబులయ్య పాలెం శేఖర్, నిమ్మలపాలెం ఆతవ రమేష్, సంతపాలెం ఎంపీటీసీ వెలగల రమణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ కిలపర్తి మురళి కృష్ణ, అడపా హరీష్,పలువురు సర్పంచులు, ఎం.పి.టి.సిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

11న ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అట్టివరం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి 11 వ తారీకున ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య తెలిపారు ముందుగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకుని ఆదర్శ పాఠశాలకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు విధిగా హాజరు కావాలని కోరారు పరీక్షకు హాజరైన విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్స్ పరికరాలు తీసుకురాకూడదని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య తెలిపారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు

విశాలాంధ్ర-వంగర: మహత్మా గాంధీ ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశంలో అనేక అక్రమాలు బయట పడ్డాయి. గ్రామాల్లోఉపాది హామీపనులను పరిశీలించిన డీ ఆర్పీలు ఉపాధిహామీ పనుల్లో జరిగిన అవకతవలను అస్సి టెంట్ ప్రోజెక్టు డైరెక్టర్ వద్దనే భహిరంగంగానే బయట పెట్టారు.గ్రామ, గ్రామాన గత వారం దినాలుగా వారు తనిఖీ చేసి నిధులు ఖర్చు ల్లో వ్యత్యాసాలను బయట పెట్టారు. అనేక గ్రామాల్లో గతంలో వేసినటు వంటి సుమారుగా 46329 మొక్కల్లో కేవలం వెలతో లెక్కపెట్టి నన్నిమొక్కలు ఉన్నట్లు పలు గ్రామాలు సీఅర్పీలు మొక్కలు పెద్దగా కనిపించటం లేదని వెల్లడించారు.అంతేకాకుండా మండలంలో గల మెట్లు కూడా లేనట్లింతెలిసింది.మండలంలో కొండ చాకరాపల్లి గ్రామంలో పెద్ద చెరువు చేసిన ఉపాధిహామీ పనుల్లో,చేసిన పనులు కంటే అధికం గా 31096రూపాయలు అదనంగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు.భాగెంపేటలో 400 మొక్కలకు గాను 32812 రూపాయలు ఖర్చు చేసి వేసినప్పటికీ ఒక్కమొక్క కూడా లేదని స్పష్టం చేశారు. కొప్పరలోస్కూల్ కాంపౌండ్ వాల్ కు పనిచేసిన కంటే అదనంగా 586రూపాయలు ఇచ్చినట్లు వెల్ల డించారు.

ఘనంగా బిర్సాముండా 123వ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆదివాసి స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా 123వ వర్ధంతి వేడుకలను ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వలస ప్రభుత్వ దోపిడీ పాలనకు, నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజల స్వాతంత్రం కోసం, ఆదివాసీ ప్రజల విముక్తి కోసం, ఏకకాలంలో సాయుధ పోరాటాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాద ప్రభుత్వంపై నడిపి అత్యంత చిన్న వయసులో 25 ఏళ్లకే బ్రిటిష్ దారుణాలకి అమరుడైన బిర్సా ముండ భారత ప్రజల స్వాతంత్ర పోరాటానికి స్వేచ్ఛ, సమానత్వ ఉద్యమాలకు వెలుగు బాటగా నిలిచారని గుర్తు చేశారు. బ్రిటీష్ వలస ప్రభుత్వం అడవుల్లో భాగమైన ఆదివాసుల స్వేచ్ఛను, హక్కులను హరిస్తూ చేసిన తీవ్ర దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా ఆయుధాలుతో వలస ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించాడు బిర్సా ముండా అన్నారు. నేడు మనం పొందుతున్న స్వేచ్ఛ, స్వాతంత్ర సాధనలో అసువులు బాసిన బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకొని దేశ సమైక్యతలో భాగం కావలసిన అవసరం ప్రజలకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం రమేష్ కుమార్, డాక్టర్ సీవీఎస్ రవీంద్రనాథ్, స్వామి నాయుడు ,శ్రీలక్ష్మి, ఈరన్న, ఎన్ఎస్ఎస్ పీఓ కుమారి బి.సంధ్యారాణి, భాస్కర్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

దశల వారీ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి : ఫ్యాప్టో

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి మహేశ్వరరావు, సెక్రటరీ జనరల్ సిహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం స్థానిక విజయనగరం జిల్లా పరిషత్ మినీస్టీరియల్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఫ్యాప్టో పరిశీలకులుగా ఏ.జీ.ఎస్. గణపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 డిమాండ్లతో రాష్ట్ర ఫ్యాప్టో దశల వారి పోరాటానికి పిలుపునిచ్చిందని. డిమాండ్ల సాధనకు విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరి పైన ఉందని,అలాగే జీ.ఓ నెంబర్ 117 ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని కోరారు. సమావేశానంతరం డి ఆర్ ఓ గణపతిరావు కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలని జీ.ఓ.నెం. 117ను రద్దుచేయాలన్నారు. బోధనేతరపనులు రద్దుచేయాలని రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సి.పి.యస్. రద్దు చేసి,ఓ.పి.యెస్ అమలుచేయాలని. పాత బకాయిలు అన్నీ చెల్లించాలన్నారు. చట్టబద్ధమైన 12వ పి.ఆర్.సి కమిటీని నియమించాలని,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వాళ్ళను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో నాయకులు డి ఈశ్వరరావు, వై.అప్పారావు, జె.వి.ఆర్.కె. ఈశ్వరరావు, రమేష్ చంద్ర పట్నాయక్,రమణ,భుకారిబాబు, శ్రీరాంమూర్తి,రాము తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తులు సారా అమ్మకాలు తయారీ చేస్తే కఠిన చర్యలు...

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్

విశాలాంధ్ర-బొబ్బిలి : సమాజంలో ప్రతి ఒక్కరు నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలని నిషేధిత సారాయి గంజాయి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దని స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ జై భీమ్ పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అస్మా ఫర్హీన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో గతంలో నాటుసారా తో పట్టుబడి కేసుల్లో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో బొబ్బిలి పీహెచ్సీ వైద్యులు డాక్టర్ క్రిష్ణకుమార్ మాట్లాడుతూ నాటుసారా లో ఎటువంటి హానికర రసయనాలు ఉంటాయో మరియు వాటి కారణంగా నాటుసారా తాగే వారిలో శరీరం పై నా మరియు నాటుసారా త్రాగే వారి ఆరోగ్యం పైనా ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో నాట్ సారా సేవించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతారని వారి కుటుంబాలు రోడ్లు పడతాయని నాటు సారా అమ్మకాలు తయారీ జోలికి ఎవరు వెళ్ళొద్దని అవగాహన కల్పించారు. న్యాయవాది బి.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ నాటుసారా తో పట్టుబడిన కేసులలో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని ప్రోహిబిషన్ చట్టం, ఎమెన్డమెంట్ -2020 ప్రకారం నేరం రుజువుయితే ఎనిమిది సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని తలపెట్టే నాటుసారాయి జోలికి పోవద్దని హితవు పలికారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జైభీమ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలని నేటి యువత అంతా చదువుపైనా ప్రత్యేక దృష్టి సారించాలని నాటుసారా, గంజాయి వంటి ప్రమాదకరమైన పదార్థాలు జోలికి వెళ్ళొద్దని , మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే కష్ట నష్టాలను, అనారోగ్య సమస్యలు పై చేసిన అవగాహనకు విశేష స్పందన లభించింది. నాటుసారా అమ్మకాలను నియంత్రించేదుకు అనేక గ్రామాలలో పరివర్తన సమావేశాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి నాటు సారా తయారీ, అమ్మకాలు, తాగేవారిలో మార్పు తీసుకు రావడం జరిగిందని నాటుసారా అమ్మకాలు చేసే వాళ్ళందరినీ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచి బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తద్వారా పాత నేరస్థులు మరల నేరానికి పాల్పడితే కేసులు జైలు శిక్షతో పాటు రెండు లక్షల వరకు జరిమానా రుసుము కట్టవలసిన ఉంటుందని హెచ్చరించారు. పాత నేరస్తులు ఎవరూ నాటుసారాయి వ్యాపారం జోలికి వెళ్ళవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ. చిన్నం నాయుడు తో పాటు బొబ్బిలి సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈపిఎఫ్ పింఛను రూ.9 వేలు చెల్లించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈపిఎఫ్ పింఛను 9వేలకు పెంచాలని ఈపిఎఫ్ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో నెల్లిమర్ల స్టేట్ బ్యాంక్ వద్ద శుక్రవారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ ఈపిఎఫ్ పింఛను రూ.9వేలు చెల్లించాలని ప్రధాన మంత్రి మోదికి పోస్టుకార్డులు పంపించనున్నట్లు చెప్పారు. ఓట్ల కోసం రాజకీయ పార్టీ నాయకులు సామాజిక పింఛన్లు రూ.3వేలు అందిస్తున్నా 58 సంవత్సరాలు సర్వీసు చేసిన వారికి రూ.1000 ఇవ్వడం దారుణమన్నారు. వచ్చే పార్లమెంట్ సెషన్స్ లోపు ఈపిఎఫ్ పింఛను రూ.9వేలు చెల్లించడానికి ఆదేశాల జారీ చేయాలని డిమాండ్ చేశారు.

గ్రీన్ ఎనర్జీవైపు అడుగేద్దాం

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం : ప్రతీఒక్కరూ పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. గో ఎలక్ట్రిక్..... గో గ్రీన్ నినాదంతో జిల్లా పరిషత్ ఆవరణలో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, ఆటోలను, కార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. వాహనాలను స్వయంగా నడిపి చూశారు. ఈ ప్రదర్శన గురించి, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన ఆవశ్యకతను, నెడ్‌క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ లాంటి సాంప్రదాయ ఇంధనాలవల్ల కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా దేశంలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ఇటీవల రాష్ట్రంలో కూడా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచే చర్యలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారని, ఈ అంశంలో కూడా మన రాష్ట్రం ఎంతో ముందుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం జిల్లా పరిషత్ ఆవరణలో ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నెడ్‌క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు మాట్లాడుతూ, కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. మన రాష్ట్రంలో సుమారు కోటి,30 లక్షల వాహనాలు ఉన్నాయని, వీటిలో అత్యధికంగా ద్విచక్రవాహనలేనని చెప్పారు. వీటి వినియోగం వల్ల లక్షల టన్నుల బొగ్గుపులుసు వాయువు వాతావరణంలో కలిసి, పర్యావరణం దెబ్బతింటోందని అన్నారు. విద్యుత్ వాడకాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణ జరగడమే కాకుండా, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, తద్వారా విదేశీ మారకద్రవ్యం కూడా ఎంతో ఆదా అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, జెడ్‌పిటిసి గార తవుడు, జెడ్పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, జెడ్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగారావుకు క్షీరాభిషేకం

గుర్రంరథంపై పల్లకిలోఊరేగించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: నియోజక వర్గంలోని బలిజిపేట మండలంలో 15రోజులక్రితం పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి జోగారావును పల్లకిలో ఊరేగించిన నూకలవాడ గ్రామస్తులు చేసిన కార్యక్రమంను రాష్ట్రస్థాయిలో అందరూ చూసి ఆశ్చర్య పోయారు. మరలానేడు కూడా ఇదే మండలంలోని పి.చాకరపల్లి గ్రామంలో మహిళలు, చిన్నారులు, యువత, గ్రామస్తులు అంతా కలిసి కట్టుగా ఎమ్మెల్యే జోగారావును క్షీరాభిషేకంను పెద్ద ఎత్తున చేసి, గ్రామంలో గుర్రంరథంపై పల్లకీలో కూర్చోబెట్టి జేజేలు పలుకుతూ, పూలుజల్లి ఊరేగింపు నిర్వహించారు. రాజకీయ నాయకులను, ప్రజా ప్రతి నిధులను వ్యతిరేకించే నేటిరోజుల్లో... పాలాభిషేకం చేస్తు న్న తీరును చూస్తు ంటే ప్రజలకు ఎమ్మెల్యే జోగారావు మీదున్న గౌరవం, అభిమానం వెలకట్టలేనిదనీ స్పష్టంగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ఎన్నో దశాబ్దాల నుండి పార్వతీపురం నియోజకవర్గంలో మారుమూల ఉన్న బలిజిపేట మండలం పి.చాకరపల్లి గ్రామానికి సరైన రోడ్డు మార్గంలేదు... చినుకు పడితే ఆగ్రామ ప్రజలు, ఆ చుట్టు ప్రక్కల గ్రామస్తులు పడే కష్టాలు వర్ణనాతీతం.. అటువంటి గ్రామప్రజల రోడ్డుకలను సాకారం చేసిన పార్వతీపురంఎమ్మెల్యే అలజంగి జోగారావు రోడ్డు వేయించి శుక్రవారం ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. దీంతో గ్రామప్రజలు పాలాభిషేకంచేసి, గుర్రపు రథంపై ఊరేగించి తమ అభిమాన నాయకుడికి అడగడుగున కృతజ్ఞతలు తెలిపారు.మాగ్రామమంతా ఏకమైవచ్చి మీకు క్షీరాభిషేకంచేసి, పుష్పాభిషేకం చేసి, మాప్రజలందరి బుజస్కందాలపై మోసుకు వెళ్లి అశ్వరదముపై మిమ్ములను గ్రామానికి తోడ్కొనివెళ్లిన మీరు చేసిన మేలు మేము మరువలేమని తెలిపారు. ఏమిచ్చి తీర్చుకోగలం మీరుణం జోగన్న అని వారంతా నినాదాలు చేస్తూ, రానున్న ఎన్నికల్లో గ్రామమంతా కలిసి కట్టుగా ఓటుద్వారా రుణం తీర్చుకునే అవకాశం మాకివ్వాలన్నారు. కార్యక్రమంలో బలిజిపేట మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, ప్రక్క మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డును సకాలంలో పూర్తి చేసిన గుత్తేదారును ఎమ్మెల్యే జోగారావు అభినందించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. తనకు ఈరోజున జరిగిన సత్కారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జరిగిన సత్కారంగా భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులు వల్లనే ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం పెద్దఎత్తున ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సామాన్యుడికి భారంగా, ధనార్జనే ధ్యేయంగా భారతీయ రైల్వేలు

లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు దామోదర్

విశాలాంధ్ర - బొబ్బిలి : జూన్ 2 న ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదం తరువాత మన రైల్వే వ్యవస్థ పై సమీక్ష చేయవలసిన అవసరం ఉందని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతీయ రైల్వే వ్యవస్థ అమెరికా, చైనా, రష్యా తర్వాత ప్రపంచంలోనే నాలుగో అతిపెద్దది. నిరుడు మార్చి నాటికి దేశీయంగా రైల్వే లైన్ల పొడవు 68 వేల కిలోమీటర్లు. సిబ్బంది పరంగా మన రైల్వే విశ్వ వ్యాప్తంగా పదో స్థానంలో నిలుస్తుందని. ఈ ఆర్థిక సంవత్సరం అంతానికి దేశీయంగా మొత్తం రైల్వే వ్యవస్థను విద్యుదీకరించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా అధిక వేగంతో ప్రయాణించగల 15 వందే భారత్ రైళ్లను మోదీ ప్రారంభించారని. అయితే ఒడిస్సా దుర్ఘటన తరువాత వేగవంతమైన రైళ్లను నడపటానికి భారత్ సిద్ధంగా ఉందాఅనే మౌలిక సందేహం ముందుకు వస్తుంది. కరోనా తర్వాత కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విధానాల వలన రైల్వే ప్రయాణం సామాన్య మానవుడికి భారంగా మారింది. కరోనా తర్వాత ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి వాటినే ఎక్స్‌ప్రెస్ రైళ్లగా మార్చి అన్ని స్టేషన్లలో ఆపుతూ ఎక్స్ప్రెస్ చార్జీలను వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు.. సీనియర్ సిటిజనులకు ఇచ్చే రాయితీలను ఎత్తివేశారు. ప్లాట్ ఫామ్ టికెట్ ను పది రూపాయలు చేశారు. అన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్ లలోని కూడా జనరల్ బోగీలు రెండే ఉంటున్నాయని, కొన్నింటిలో ఒకటి మాత్రమే ఉంచారని. జనరల్ భోగిలలో ప్రయాణం అంటేనే ప్రత్యక్ష నరకంగా మారిందని అనేక రైళ్లలో గతం కంటే స్లీపర్ భోగిలను తగ్గించి వాటి స్థానంలో ఏసీ బోగీలను పెంచుతూ వెళు తున్నారు. దీనితో స్లీపర్ బెర్త్ లు దొరకడం గగనంగా మారింది. స్లీపర్ బెర్త్ లు దొరకక థర్డ్ ఏసి కి ఎక్కువ మొత్తం వెచ్చించే స్తోమత లేక చాలామంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గోదావరి ఎక్స్ప్రెస్‌లో 415 రూపాయలు ఉంటే థర్డ్ ఏసి 1090 రూపాయలు, సెకండ్ ఏసి 1535 ఫస్ట్ చేసి 2565 రూపాయలు. తిరుమల ఎక్స్ప్రెస్ లో విజయవాడ నుండి తిరుపతికి స్లీపర్ బెర్త్ 245 రూపాయలు, థర్డ్ ఏసి 660 రూపాయలు. దీనిని బట్టి సామాన్యుడికి రైల్వే ప్రయాణం ఎంత భారం అవుతుందో అర్థం అవుతుందని అన్నారు. భారతీయ రైల్వేలో మొత్తం మంజూరు అయిన పోస్టులు 14.93 లక్షలు. కొంత కాలంగా నియామకాలు మంద కోడిగా తాగుతుండటంతో 3.14 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వే భద్రతకు సంబంధించిన విభాగంలో 1.5 లక్షల పోస్టులు ఖాళీగా మూలుగుతున్నాయి. ఉద్యోగ విరమణలు, కొత్త రైళ్ల ప్రారంభం వల్ల ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై పెను భారం పెరుగుతుంది. పై విశ్లేషణను బట్టి మన రైల్వే వ్యవస్థకి హై స్పీడ్ రైళ్లపైన ఉన్న శ్రద్ధ ఉద్యోగ నియామకాల పైన గాని సామాన్యుడికి రైలు ప్రయాణం అందు బాటులో ఉంచాలనే ఉద్దేశంగాని లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సమస్యలపై అడిగే ధైర్యం మన రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి లేదు. కాబట్టి ప్రజలే అప్రమత్తమై వాస్తవాలు తెలుసుకొని వచ్చే ఎన్నికలలో సరియైన నాయకులను ఎన్నుకోవాలని అన్నారు.

తాడంగి గణేష్ ప్రతిభ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసి గ్రూపు చదివి ఇటీవల రిలీవ్ అయిన తాడంగి గణేష్ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎపి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల ఎంట్రన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా 18వ ర్యాంకును సాధించడం జరిగింది. గణేష్ ను కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు కళాశాల సిబ్బంది అభినందించారు. సివిల్ సర్వీస్ ఉద్యోగాలను టార్గెట్ గా పెట్టుకొని ముందుకు సాగమని సిబ్బంది ప్రిన్సిపాల్ ప్రోత్సహించారు. గణేష్ ఇంటర్ మొదటి సంవత్సరం 466 మార్కులు, రెండవ సంవత్సరం 473 మార్కులు మొత్తం 939 మార్కులు సాధించినట్లు తెలిపారు. గణేష్ పార్వతీపురం మండలం జమదాల పంచాయతీ మంగోడివలస గ్రామం అని తల్లితండ్రులు తాడంగి గిందమ్మ, తాడంగి దిబ్బన్న అని తెలియచేశారు.

భూ సర్వే ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - కొమరాడ : భూ సర్వే ద్వారా రెవెన్యూ సంస్థలు పరిష్కారం తాసిల్దార్ రాధా కృష్ణ రీ సర్వే ద్వారా ప్రతి రైతు భూసంస్థలు పరిష్కరించుకోవచ్చని శుక్రవారం గంగిరేగివలస గ్రామంలో మరియు విక్రం పురం పంచా యతీలో గ్రామసభ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సిహెచ్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో చాలా గ్రామాల్లో జగనన్న శాశ్వత బుహక్కు స్టోన్ ప్లాంటేస్ జరిగిందని అలాగే మిగతా గ్రామాల్లో రైతులందరూ రీస్ సర్వే చేయించుకోవాలని ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దన మరియు సర్పంచ్ కోడి తిరుపతిరావు మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు కలింగే మల్లిబాబు టిడిపి అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవ కోటి వెంకట నాయుడు వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

సీఆర్టీల నియామకానికి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల : యుటిఎఫ్

విశాలాంధ్ర - బెలగాం : గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో సిఆర్టీలను రెన్యువల్ చేయుటకు జీఓ నెం -195 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని సుమారు 1770 పోస్టులును రెన్యువల్ చేస్తారని సిఆర్టీలకు తే 1-6-23 నుండి 30-4-2024 వరకు 11 నెలల జీతం చెల్లించాలని ఉత్తర్యులు ఇచ్చారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. మురళి మోహన్ రావు తెలిపారు. సిఆర్టీల రెన్యూవల్ కోసం అధికారులు చర్యలు ప్రారంభించాలని, కౌన్సిలింగ్ విధానం ద్వారా నియామకాలు చేపట్టాలని కోరారు. సిఆర్టీలందరిని రెగ్యులరైజ్ చేయాలని ఉద్యమ కార్యాచరణ చేపట్టుటకు ఈ నెల 11వ తేదీన పార్వతీపురం సుందరయ్య భవనంలో సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ప్రతీ సిఆర్టీ హాజరు కావాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, ఎస్. మురళి మోహన్ రావు కోరారు.

గర్భిణులకు భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తెర్లాం నందు పీఎమ్ ఎస్ఎమ్ఏ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో 55 గర్భిణీలకు వైద్యాధికారి డా. రవికుమార్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమం కు ఎమ్ పీపీఎస్ . ఉమాలక్ష్మి వచ్చిన గర్భిణీలు అందరికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - దెంకాడ : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండల సమావేశం ఏఏబి చైర్మన్ పతివాడ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖచే అమలవుతున్న అన్ని కార్యక్రమాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని వరి విత్తనాలు కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సిబ్బంది వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే ముందుగానే యూరియా కొన్ని గ్రామాల్లో నిలువ చేసి ఉంచామని తెలిపారు వ్యవసాయ అధికారి పి.నిర్మల మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సన్నద్ధతపై వివరించారు. పచ్చిరొట్ట యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అమలవుతున్న సదుపాయాలను రైతులందరూ వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పిన్నిటి తమ్మి నాయుడు తాసిల్దార్ పి.ఆదిలక్ష్మి సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో కుటుంబ వైద్య కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సీతానగరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లచ్చయ్యపేట గ్రామంలో కుటుంబ వైద్య కార్య క్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సీతానగరం వైద్యులు ఉషారాణి ఆధ్వర్యంలో రోగులకు తనిఖీలు నిర్వహించి మందులు అందజేసారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు. అంటిపేటలో కూడా వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.

పరీక్షిత్‌రాజు దంపతులకు ధన్యవాదాలు

విశాలాంధ్ర - బెలగాం : గుమ్మలక్ష్మిపురం మండలం నెల్లికెక్కువ పంచాయతీ డోంగరి కెక్కువ గ్రామానికి చెందిన వ్యక్తి పార్వతీపురం జిల్లా ఆసు పత్రిలో చనిపోయారని అంబులెన్స్ కావాలని ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణికి ఫోన్ చేశారు. వెంటనే జగతి ఎమర్జెన్సీ అంబులెన్స్ పార్థీవ దేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి నుండి డోంగరికెక్కువ గ్రామానికి చేర్చారు. ఫోన్ చేయగానే స్పందించి కష్ట కాలంలో సాయం చేసినందుకు గ్రామస్తులు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి పరీక్షిత్ రాజు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు సీతంపేటలో కమ్యూనిటీ హాలుకి శంఖుస్థాపన పూజలు

హాజరు కానున్న విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మేజరు పంచాయతీ మధుర గ్రామమైన సీతంపేట గ్రామంలో విశాఖ పార్లమెంటు సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ చేతుల మీదుగా కమ్యూనిటీ హాలుకి శంకుస్థాపన పూజలు శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శేషుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు తదితరులు హాజరు కానున్నారని వెల్లడించారు.

సీఆర్టీల రెన్యువల్ ఉత్తర్వులు పట్ల హర్షం

విశాలాంధ్ర - బెలగాం : రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న 1770 మంది కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు (సీఆర్టీలను) 2023-24 విద్యా సంవత్సరం గాను రెన్యువల్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతీలాల్ దండే ఉత్తర్వులు ఇవ్వడం పట్ల గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రెన్యువల్ ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో వందశాతం మహిళా సిఆర్టీలను నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో కొన్ని బాలికల పాఠశాలల్లో పురుష పిఈటి, పిడిలు, బాలుర పాఠశాలల్లో మహిళా పిఈటి, పిడి, సిఆర్టీలు ఉండే వారని ఈ సంవత్సరం అలా లేకుండా రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు.

నిరుపేద దివ్యాంగురాలికి రెండు నెలల రేషన్ అందజేసిన విజయనగరం యూత్ ఫౌండేషన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రాయల్ క్యాబ్స్ వద్ద విజయ నగరం యూత్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో నెల్లిమర్ల కీర్తి వీధికి చెందిన దివ్యాంగు రాలు నక్కన మంగమ్మ యొక్క తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. ప్రభుత్వం ఇచ్చిన వికలాంగ పెన్షన్ మీదే ఆవిడ జీవనాధారం సాగిస్తుంది, ఆమె పోషణకి ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి సెక్రెటరీ కానూరు శంకర్రావు అభ్యర్థన మేరకు ఆమెకు రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు ఆమెకి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, రఘు, విజయ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు

లే అవుట్ పై అభ్యంతరాలు తెలియజేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పురపాలక సంఘ పరిధిలో బెలగాం రెవిన్యూ విలేజ్ సర్వే నెం.566/పి నందు గల విస్తీర్ణం ఎ. 3.95 సెంట్లు గల స్థలము నందు అనధికారకముగా వేయబడిన 71 ప్లాటులతో కూడినలే-అవుట్ ను డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారు లే -అవుట్ రెగ్యులైజేషన్ స్కీము నందు జారీ చేయబడిన జిఒ ఎంఎస్ నెం.10, ఉత్తర్వులకు లోబడి ఇన్ ప్రిన్సిపల్ లే-అవుట్గా ఐపీఎల్ నెంబర్.2020/డిటిసిపి బుడ పార్వతీపురం/ 000021, ద్వారా ఆమో దించుట జరిగినది. సదరు లే-అవుట్ ప్లాన్‌ను పార్వతీపురం పురపాలకసంఘ కార్యాలయ నోటీసు బోర్డు నందు ప్రచు రించుట జరిగినది. కావున సదరు లే-అవుట్ విషయమున ఎటువంటి అభ్యంత రములు ఉన్న యెడల నేటి నుండి 15 దినములలో లిఖిత పూర్వకముగా పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయమునకు సమర్పించవలసినదిగా మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారి పి.కనకారావు, కిషోర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం, పెదంకలంలో పిఎంఎస్ఎంఏ కార్యక్రమాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శుక్రవారం నాడు ప్రధానమంత్రి సురక్ష మాతృ అయాన్ కార్యక్రమాన్ని వైద్యులు శిరీష, ఉషారాణి, రాధాకాంత్ ఆద్వర్యంలో నిర్వహించారు. ప్రతీనెల 9న నిర్వహించే ఈకార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు. రక్తహీనత నివారణకు తగుచర్యలు తీసుకోవాలని వారికి తగు సూచనలు సలహాలను తెలియజేస్తామని చెప్పారు. హైరిస్క్ గర్భిణీలు తీసుకోవాల్సిన చర్యలపై వారికి, స్థానికంగా ఉండే వైద్య సిబ్బందికు, ఆశా కార్యకర్తలకు వివరిస్తామని తెలిపారు. గర్భిణీస్త్రీల ఆరోగ్యం మెరుగు పరిచేందుకు వారు వాడాల్సిన పౌష్టికాహార నియమాలు పాటించే విధంగా వారిని నిరంతరం సిబ్బంది పర్యవేక్షణ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలి

- వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకొని చేరుకునేందుకు కృషి చేయాలి
- నాడు - నేడు పనుల్లో వేగం పెంచాలి
- డివిజన్ స్థాయి సమీక్ష నిర్వహించిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - చీపురుపల్లి : పేదలందరికీ సొంత ఇళ్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. చీపురుపల్లి డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లో నిర్దేశిత లక్ష్యాలు చేరుకునేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయ కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే నాడు నేడు పనుల్లో ఆశాజనక ఫలితాలు సాధించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో నాడు - నేడు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులపై శుక్రవారం చీపురుపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె మార్గ నిర్దేశకాలు జారీ చేశారు. వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు ప్రణాళికాయుత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె మండలాల వారీగా అధికారులను, సచివాలయం ఇంజీరింగ్ అసిస్టెంట్లు లేపి అక్కడ సాధించిన ప్రగతి గురించి ఆరా తీశారు. నివేదికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వారం వారం స్టేజ్ అప్డేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరం అనుకుంటే లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ప్రోత్సహం అందించాలని చెప్పారు. ఇటీవల వచ్చిన కొత్త డి.పి.ఆర్.కు అనుగుణంగా పని చేయాలని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు. రాజాం నియోజకవర్గ పరిధిలో 85 శాతం లక్ష్యాలను మాత్రమే చేరుకున్నారని.. ఇది సరిపోదని శత శాతం చేరుకోవాలని నిర్దేశించారు. తక్కువ పురోగతి సాధించిన గ్రామాల్లో మరొకసారి అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒక సారి నూతన లక్ష్యాలు వస్తాయని వాటికి అనుగుణంగా అందరూ పని చేయాలని సూచించారు. నాడు - నేడు మన బడి పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, టాయ్లెట్, కిచెన్ షెడ్స్ పనులను వీలైనంత వేగంగా ముగించాలని చెప్పారు. జిల్లాలో 390 పాఠశాలల్లో ఇంటరాక్టివ్ కిట్ ఏర్పాటు చేయాల్సి ఉంది కాబట్టి సంబంధిత పనులను ముందుగా చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ విభాగం పరిధిలో చేయాల్సిన పనులను త్వరితగతిన ముగించాలని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సరిగ్గా నిర్వహించాలని సూచించారు. నాడు - నేడు పనులు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పనులు పూర్తి అయినా వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు.

నాడు-నేడు ఉపకరణాలను స్థానికంగా కొనుగోలు చేసుకోండి

పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో చేపడుతున్న నాడు-నేడు పనుల్లో భాగంగా అవసరమైన విద్యుత్, టాయ్లెట్, టైల్స్ ఉపకరణాలను స్థానికంగా కొనుగోలు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇండెంట్ పెట్టుకొని నిబంధనలు ప్రకారం వస్తువులను కొనుగోలు చేసుకొని పనులను వేగంగా ముగించాలని చెప్పారు. వీటికి సంబంధించి ఆర్థిక వనరులను ముందుగానే చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో చీపురుపల్లి ఆర్డీవో అప్పారావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. రమణ మూర్తి, డి.ఈ.వో. లింగేశ్వర రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీఓలు, గృహ నిర్మాణ, ఇతర శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలి

విశాలాంధ్ర - గంట్యాడ : వరి విత్తనాలు ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో నిలువ ఉండేలా చూడాలని ఎంపీపీ హైమావతి అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల ఎంపీడీవో సమావేశం మందిరంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రండి రాము నాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పచ్చిరొట్ట ఎరువులను రైతులకు సకాలంలో రైతు భరోసా కేంద్రాలలో ఉంచి రాయితీపై అందజేయాలని అన్నారు. వరి విత్తనాలను ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో నిలువ ఉంచాలని ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న విత్తనాన్ని అధికారులు పరిశీలించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందించేలా చూడాలని అన్నారు. కొత్త వరి వంగడాలను రైతులకు అందించాలని జడ్పీటిసి వర్రీ నరసింహమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, వ్యవసాయ అధికారి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొట్లాటలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : కొట్లాటలో వ్యక్తికి గాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపరం మున్సిపాలిటీ పరిధిలోని జగన్నాధపురం కోసూరు(కోలనీ) వారి వీదికి చెందిన వడికంచరి గంగరాజు కుల వృత్తి చేసుకొని (ఇత్తడి పని) జీవిస్తూ ఉంటాడు. శుక్రవారం ఉదయం తన వదిన కూతురు మహేశ్వరి తగువు పెద్దమనుష్యులమధ్య చర్చించుకొని మాట్లాడుకుందామని త్రినాద స్వామికోవెల ఎదురుగా ఉమా మారన ఇంటి వద్దకు తన బార్య రుపావతి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు వీదిలో ఇరుగుపొరుగు పెద్దలు 29 వార్డు కౌన్సిలర్ యడ్ల త్రినాద మాట్లాడుతుండగా తన వదిన కుతురు భర్త సోమేశ్వరరావు, అతని తమ్ముడు సతీష్ వాళ్ల నాన్న క్రిష్ణ అందరి మధ్య కేకలు వేసుకొన్నారు. మద్యలో మారన సతీష్ త్రాగివచ్చి బండ బూతులు తిట్టి తీర్పు నీవు చెప్పినట్లు వినాలిరా నీకు ఇలాకాదురా అని గంగరాజుపైకి వచ్చి క్రిందకు పడదోసి కాళ్లతో తన్ని చేతిలో ఇనుప వస్తువుతో కొట్టడంతో తలకు గాయం అయింది. సతీష్ నాన్న క్రిష్ణ బండబూతులు తిడుతూ బెదిరిస్తున్నాడు. సతీష్ మాట్లాడితే నీ అంతుచుస్తానని బెదిరించాడు. అక్కడ వున్న పెద్దమనుష్యులు ఎవరి మట్టుకు వారిని విడదీసి దెబ్బలాడి పంపివేశారు. అక్కడ నుండి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి వచ్చి జాయిన్ అవగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

భర్త మందలించడంతో భార్య ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర - బెలగాం : భర్త మందలించడంతో భార్య ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మున్సిపాలిటీ తాళాబత్తుల వీదికి చెందిన షేక్ నాగిని గృహిణి. భర్త పెయింటర్‌గా పనిచేస్తున్నాడు పెళ్ళయి 6సం.లు అయ్యింది. ఇద్దరుసంతానం. శుక్రవార ఉదయం తన భర్తతో ఇంటి వద్ద ఫ్యామిలీ విషయమై గొడవ పడగా సదరు గొడవ జరిగినపుడు ఆమె భర్త లేనిపోని మాటలు ఆడాడని మనస్తాపం చెంది పాత బ్లేడుతో చేతిపై కోసుకుని ఇంటిలో గతంలో వాడగా మిగిలిన ఎలకలు ముందు ఉంటే గ్లాసులో కలుపుకొని త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన బందువులు చుట్టు ప్రక్కలవాళ్ళు వచ్చి త్రాగినది కక్కించటానికి ప్రయత్నంచేసారు. తరువాత ఆమె భర్త వచ్చి ఎందుకు అలా చేసుకున్నావని అడిగి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

12న జరిగే డిఇఇ సెట్‌కు పకడ్బంధీ ఏర్పాట్లు

జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : డైట్ కాలేజీల్లో ప్రవేశాలకోసం ఈ నెల 12న జరిగే డిఇఇ సెట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. డిఈఈ సెట్ నిర్వహణ పై తన ఛాంబర్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష సోమవారం ఉదయం 10 నుంచి 12.30 గంటలు మధ్య, స్థానిక అయాన్ డిజిటల్ సెంటర్‌లో జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో సుమారు 175 మంది పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం త్రాగునీరు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి చేరుకొనేందుకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించిందని చెప్పారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లక్ష్మీకుమారి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ దేవ్ ప్రసాద్, పోలీసు, ఆర్‌టిసి, ఎపిఇపిడిసిఎల్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.10 వేల విరాళం అందజేసిన యువనేత గొంప

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మేజరు పంచాయతీ శివారు సీతంపేట గ్రామంలో శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం) స్థిర మూర్తి ప్రతిష్ఠాపన మహోత్సవంలో టీడీపీ శృంగవరపు కోట నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ ముఖ్య అతిథిగా శుక్రవారం సాయంత్రం హాజరయ్యారు. ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ అర్చకులు ద్వారా గోత్రనామాలు, వేద మంత్రాలు నడుమ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామిలయములో గొంప క్రిష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు యువనేత గొంప క్రిష్ణకి శాలువ కప్పి సన్మానించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సమక్షములో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర వారి దేవాలయము కమిటీ సభ్యులకు రూ.10,000 విరాళం అందజేశారు. అనంతరం గొంప క్రిష్ణని ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడిబాబు, జుత్తాడ రామసత్యం, ఆదారి ఉమామహేశ్వరావు, లగుడు ఎర్రినాయుడు, మండా త్రినాథ్, మాదిబోయిన మంగరాజు, కేవీ సత్యనారాయణ, ఇందుకూరి శ్రీనిరాజు, కిలపర్తి హరి, గౌరపల్లి ఈశ్వరరావు, ఎర్రినాయుడు దండుపాటి తదితరులు పాల్గొన్నారు.

గెడ్డను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొమరాడ : మండల కేంద్రంలో గడ్డల అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని కొమరాడ పిఎసిఎస్ ప్రెసిడెంట్ మరడన సూరపు నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గడ్డను ఆక్రమిస్తున్న ప్రదేశాన్ని గ్రామ పెద్దలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరాడ కొత్తవలస గ్రామం నుంచి నాగవల్లి నది వరకు గల గడ్డను కొంతమంది అక్రమార్కులు ఇష్టానుసారంగా మట్టి పోసి కబ్జా చేస్తున్నారని తెలిపారు. మేరవైపు గెడ్డ పక్కనున్న భూ యజమానులు గడ్డను ఆక్రమించేందుకు మట్టి పోసి గడ్డలో ఉన్న చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. మండల కేంద్రంలో భూమికి ధరలు ఆకాశాన్ని అందడంతో అక్రమార్కులు ఆశపడి కబ్జాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గెడ్డలు కబ్జా చేస్తే దిగు అయకట్టు రైతులకు సాగునీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. గెడ్డ అక్రమాలకులపై రైతులతో కలిసి కొమరాడ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు ఎం సింహాచలం నాయుడు మాట్లాడుతూ గడ్డ సుమారుగా 30 అడుగుల వెడల్పు ఉండేదని అయితే ఇది పక్కన ఉన్న రైతులు గడను కబ్జా చేస్తున్నారని తెలిపారు. తక్షణమే ఈ విషయంపై గ్రామంలో రైతులతో మాట్లాడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. దీనితోపాటు గ్రామ పెద్దలు సిరికి సింహాచలం తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ డిపోను ఆకస్మిక సందర్శించిన జోనల్ చైర్మన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయ నగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం ఆర్టీసీ జోనల్ చైర్మన్ గదల బంగారమ్మ సందర్శించారు. కాంప్లెక్స్‌లో ఉన్న వివిధ విభా గంలను తనిఖీ చేశారు. ఈ సందర్భంలో మహిళా కండక్టర్‌లు జోనల్ చైర్మన్ దృష్టికి సెలవులు మరియు బదిలీలపై విన్నవించారు దానికి జోనల్ చైర్మన్ వెంటనే స్పందించి డిపో మేనేజర్ జె. శ్రీనివాస్‌ని పిలిచి వారి సమస్యలు ను వెంటనే పరిష్కరించాలన్నారు. డిస్పెన్సారీలో సందర్సించి సిబ్బందికి అందిస్తున్న వైద్య సేవలు మరియు సౌకర్యంలు గూర్చి ఆరా తీసారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్గో సేవలు విభాగంను సందర్సించి కార్గో మేనేజర్ కె.దివ్యతో కార్గో సేవలు గూర్చి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు కు నాణ్యమైన సేవలు అందించాలని పలు సూచనలు చేసారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ అశోషియేషన్ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి, సంఘ ప్రతినిధిలు రవికాంత్, శ్రీను కలిసి జోనల్ చైర్మన్‌కి వినతి పత్రం సమర్పించారు.